
ప్రశంసాపత్రం అందుకుంటున్న శరత్‌రావు


అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్

ఏఎస్పీవెంకటేశ్వర్లు

ఈఈ అశోక్ కుమార్

డీఈవో రవీందర్ రెడ్డి

డీఆర్డీవో విజయలక్ష్మి


డీపీఆర్వో తిరుమల

డీఎస్పీ గంగారెడ్డి

కరుణాకర్

ఉత్తమ సేవలకు గుర్తింపు..

- పలువురికి ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత
- కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే అవార్డుల ప్రదానం

నిర్మల్ అర్బన్, జనవరి 26 : జిల్లాలో పలు శాఖల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన పలువురు ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నుంచి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ ఎల్ కిశోర్ కుమార్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఈఈ ఆర్ అండ్‌బీ అశోక్ కుమార్, డీఈవో ఏ రవీందర్ రెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి పీ ప్రభాకర్ రావు, ఆర్డీవో ఆర్ రత్న కల్యాణి, ఆర్డీవో సీహెచ్ కోమల్ రెడ్డి డీఎస్పీ ఏ.గంగా రెడ్డి, ఈఈ (ఎంబీ) సందీప్, జిల్లా ఆడిట్ అధికారి విజయ, ఎక్సైజ్ సూపరింటెండెంట్, శ్రీనివాస్ రెడ్డి, ఏడీ మార్కెటింగ్ అస్రఫ్ అహ్మద్, డీపీఆర్వో తిరుమల, డీటీడీవో అంబాజీ, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి , ఈడీ ఎస్పీ కార్పొరేషన్ హన్మండ్లు, డీఆర్డీవో విజయలక్ష్మి, సివిల్ సప్లయ్ డీఎం శ్రీకళ, ఈడీఎం నదీమ్‌లు జిల్లా స్థాయి అవార్డులను అందుకున్నారు.

రెవెన్యూ శాఖలో : పి.ప్రవీణ్ కుమార్ తహసీల్దార్, ఎండీ అతిఖొద్దీన్ తహసీల్దార్, శ్రీదేవి తహసీల్దార్, శ్రీలత తహసీల్దార్, జే శ్రీనివాస్ రావు, ఆర్ శ్రీనివాస్, రాకేశ్, అతీఫ్, నరేశ్, విజయ్, పీ వెంకట రమణ, సోహెల్ రహమాన్, డీ రాజశ్రీ, పరమేశ్, మహేశ్, కిరణ్, భోజన్న, నరేశ్, రవీందర్, సాయి నాంపల్లి శ్రీనివాస్,

పోలీస్ శాఖలో : ఎం నైలు, కే మల్లేశ్, రాంనిరాజన్, కె.రజినీ కాంత్, ఎండీ గౌస్, కె.సందీప్, కె.రమేశ్, జి.బాబారావ్, దిగంబర్, చంద్ర భూషణ్, రవి నాయక్, అబ్దుల్ జబ్బార్, బాలాజీ, అనుప్రియ, ఆర్.అనిల్, అనసూయ, రాధిక, రాజేశ్వర్, మహేశ్, శంకర్ రావు, ఎం దేవత, శివసాయి వర్ధన్, ప్రసాద్, రమేశ్, సతీశ్ రెడ్డి, ఆనందం, రాజన్న,

వ్యవసాయ శాఖలో : సాయి కృష్ణ, ఎం ఉమేశ్, జె.తిరుపతి, సీహెచ్ గణేశ్,

సర్వే ల్యాండ్ రికార్డ్‌లో : ప్రవీణ్ కుమార్

ఆయుష్ శాఖలో : టి. రాం ప్రసాద్.

బీసీ సంక్షేమ శాఖలో : షేక్ ఆయుబ్, రాఘవేందర్

జడ్పీలో : వి.వనజ, ఏ వేణుగోపాల్, షాహిద్ అహ్మద్, పి.రమేశ్

సహకార శాఖలో : ఎండీ జబీయోద్దీన్, సి. విజయ్ కుమార్, షరత్

సివిల్ సప్లయ్‌లో : ప్రకాశ్, కె. కవిత, శంకర్. ఏ వినోద్,

జిల్లా పంచాయతీ రాజ్ శాఖలో : చంద్రశేఖర్, అబ్దుల్ అజీజ్, రాజేందర్, ప్రసాద్, రావుల స్వాతి, ఆశన్న, భోజన్న, ఇమ్రాన్, సునిల్

డీఆర్డీవోలో : శరత్ చంద్ర, శివలింగం, సురేశ్, నవీన్, కమలాకర్, రమణ, వెంకట సాయి ప్రసాద్, అర్జ బాయ్, గుగ్లవత్ బీక్ సింగ్, శారద,

అగ్ని మాపక శాఖలో : నవీన్ కుమార్, సాయన్న, రాజు, రవి,

అటవీ శాఖలో : రామకృష్ణ, ప్రకాశ్, నరేశ్ జాదవ్, సృజన్

హార్టికల్చర్, సెరి కల్చర్‌లో: అలియా ఫాతిమా, చరణ్ రెడ్డి,

ఉన్నత విద్యాశాఖలో : స్వామి, రాజు, సాయి నాథ్,

మాధ్యమిక శాఖలో : వసీమోద్దీన్, డి.శ్రీనివాస్, సీహెచ్ శాలిని,

నీటిపారుదల శాఖలో : నవీన్ కుమార్, అజార్ హుస్సేన్, మోహినొద్దీన్, కీర్తి, మోహన్ రెడ్డి, చంద్రకళ, గణేశ్,

ఐసీడీఎస్‌లో : అనిల్, మధుసూదన్ రెడ్డి, నాగమణి

న్యాయ శాఖలో : పోతన్న, షీఫాలి, ఆర్ ధనలక్ష్మి, జి.శ్రీకాంత్, పి.వెంకట రమణ, ఎస్‌బీఐలో...వరాహగిరి గౌడ్, రాజశేఖర్, సందీప్ సింగ్

మిషన్ భగీరథలో : హరీశ్, ఆర్.శ్రీనివాస్,

మున్సిపాలిటీలో : అంబిక, వామన్, రవి, లక్ష్మణ్, రాజు, పి. సుశీల, లింగన్న, భీమన్న, నవీన్,

స్వప్న శశికాంత్

నదీం

రమణ

రమణారెడ్డి

ఆర్డీవో రత్న కల్యాణి

శ్రీదేవి

వైద్య ఆరోగ్య శాఖలో : ఆకాశ్, సౌమ్య, రాంపెల్లి రమేశ్, సంద్ర, లస్మన్న, నసీముున్నీసా, మాధవి, గణేశ్ నాయక్, సౌమ్య, వాసు, అన్నపూర్ణ, వనిత,

108లో : రవీందర్ రెడ్డి, సాయిబాబా, రాజీవ్ ఆరోగ్యశ్రీలో.. సునీత, ప్రవీణ్ కుమార్

మీసేవలో : కొప్పుల కరుణాకర్..

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్‌లో : కమలాకర్, సంజయ్ కుమార్, తౌఫీఖొద్దీన్,

ప్రణాళిక శాఖలో : ఉదయ్ కుమార్, రామవంత్ సురేశ్

ఎక్సైజ్ శాఖలో : శంబు దేవ్, వెంకటేశ్, వినీషా,

ఎస్సీ సంక్షేమ శాఖలో : లత, శారద,

వాణిజ్య పన్నుల శాఖలో : సంతోష్ కుమార్, ముషారఫొద్దీన్

పాఠశాల విద్యాశాఖలో : శశిధర్, లింబాద్రి, మధుసూదన్, గణేశ్..

ట్రెజరీ శాఖలో : మనోహర్ రావు, హుస్సేనీ పాల శీతలీకరణ కేంద్రంలో...మధు సూదన్, వెంకట రమణా రెడ్డి,

టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్‌లో : సరస్వతి, లక్ష్మీనారాయణ, శ్యామల రాణి, రమా దేవి,

టీఎస్‌ఆర్టీసీలో : రాజ శేఖర్, ఎస్‌డీ అలీం,

తెలంగాణ వైద్యా విధాన పరిషత్‌లో...ఇబ్రహీం, ఎస్కే భాష, కె.సునీత, వెంకట సాయి

గిరిజన సంక్షేమ శాఖలో : మనోజ్ కుమార్, లక్ష్మీ, ధన్‌సింగ్..

విద్యుత్ శాఖలో : తాళ్ల నటేందర్, సాయి కిరణ్, బాష, సంతోష్ కుమార్..

రవాణాశాఖలో : సీహెచ్ శ్రీదేవి, దీపారాణి, వికాస్..

పశు సంవర్ధక శాఖలో : డాక్టర్ బీ రాణి, చంద్రశేఖర్ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, అదనపు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఉన్నారు.

నిర్మల్‌అర్బన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ జానకి షర్మిల

ఖానాపూర్ : త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న

భైంసా : ఏరియా దవాఖానలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ఊరూరా ఘనంగా 'గణతంత్రం'

- అంబరాన్నంటిన వేడుకలు
- జాతీయ జెండాను ఎగుర వేసిన అధికారులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నమస్తే తెలంగాణ న్యూస్‌నెట్‌వర్క్ : జిల్లాలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా సంబురాలు అంబరన్నాంటాయి. నిర్మల్, భైంసా, ఖానాపూర్‌తోపాటు గ్రామాల్లో వివిధ శాఖల కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలతోపాటు పలు చోట్ల జాతీయ జెండాను ఎగురేశారు. నిర్మల్ కలెక్టరేట్ సమీకృత భవనంలో ఉదయం 8.30 గంటలకు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్లు కిశోర్‌కుమార్, ఫైజన్ అహ్మద్, ఆర్డీవో రత్న కల్యాణి, జిల్లా అధికారులు విజయలక్ష్మి, రవీందర్ రెడ్డి, అంబాజీనాయక్, రాజేశ్వర్ గౌడ్, అంజిప్రసాద్, గంగాధరయ్య, శ్రీలత, శ్రీకళ, నరేంద ర్‌రాథోడ్, క్రాంతికుమార్, సందీప్, శంకరయ్య, రామారావు, అశోక్‌కుమార్, జయంత్‌రావు చౌహాన్, నాగారాజు, అశ్వక్‌అహ్మద్, మల్లికార్జున్, హన్మండ్లు, తదితరులున్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్మల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, గాంధీ పార్కులో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రత్నా కల్యాణి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. జడ్పీ కార్యాల యంలో జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ జెండా ఎగురవేశారు. జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి హాజర య్యారు. టీఎన్జీవో అధ్యక్షుడు ప్రభాకర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి విలాస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. జిల్లా కోర్టులో జిల్లా జడ్జి కర్ణ కుమార్, జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డీటీవో అజయ్ కుమా ర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అట వీ అధికారి రాంకిషన్, అగ్ని మాపక శాఖ కార్యాలయంలో జయంత్ రావ్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ గంగారెడ్డి, పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ పురుషోత్తం చారి జెండాను ఎగుర వేశారు. అలాగే నిర్మల్ క్లబ్‌లో కార్యదర్శి ఎర్రవోతు రాజేందర్ ప్రతిమారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ క్యాం పు కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ గంగారెడ్డి, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు. వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ జీవీడీఎస్ ప్రసాద్, ప్రధాన దవాఖానలో సూపరింటెండెంట్ సునిల్, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సరోజ, సీడీపీవో కార్యాలయంలో నాగమణి, సఖీ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి రమేశ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. భైంసా ఏరియా దవాఖానలో ఎమ్మెల్యే రామారావు పటేల్, మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి హాజరయ్యా రు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలు, ప్రభు త్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా జరిగాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.

భైంసా : బీఆర్ఎస్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

దస్తురాబాద్ : ఎండీపీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి

నిర్మల్‌అర్బన్ : జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, నాయకులు

నిర్మల్‌అర్బన్ : ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఎగురవేసి సెల్యూట్ కొడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లు

భైంసాటౌన్ : వానల్‌పాడ్ జడ్పీ స్కూల్‌లో ..

సారంగాపూర్ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీదేవి

కుభీర్ : సహకార సంఘంలో జెండాకు వందనం చేస్తున్న గంగాచరణ్, నాయకులు

ఖానాపూర్‌టౌన్ : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ మోహన్

దిలావర్‌పూర్ : తహసీల్ కార్యాలయంలో జెండాను ఎగరేస్తున్న తహసీల్దార్ సరిత

జిల్లా సహకార అధికారిగా నర్సయ్య

కలెక్టర్‌కు పూలమొక్కను అందిస్తున్న నర్సయ్య

నిర్మల్ టౌన్, జనవరి 26 : జిల్లా సహకార శాఖ అధికారిగా కే నర్సయ్య శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. జిల్లా సహకార శాఖ అధికారిగా ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్ ఆకా జనరల్ మేనేజర్‌గా పదోన్నతిపై వెళ్లారు. సహకార శాఖలో సీనియర్ అధికారి నర్సయ్యకు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ మంచిర్యాలకు ఇన్‌చార్జి అధికారిగా నియమించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, రాజమల్లు పాల్గొన్నారు.

కేంద్ర విధానాలకు నిరసనగా ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

నిర్మల్ టౌన్, జనవరి 26 : కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం కార్మిక సంఘాల జేఏసీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు నంది రామ య్య, రాజన్న, రామలక్ష్మణ్, నూతన్‌కుమార్, తిరు పతి, బక్క న్న, హరిత, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సన్మానం

భైంసా, జనవరి 26 : భైంసాలోని బ్లడ్ డోనర్ గ్రూప్ ఏర్పాటు చేసి రక్తదానం చేస్తుండడంతో ఎమ్మెల్యే రామారావు పటేల్ శుక్రవారం ఆయనను శాలువాతో సత్కరించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, తదితరులు ఉన్నారు.

చికెన్, మటన్ షాపుల్లో తనిఖీలు

భైంసా, జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా చికెన్, మటన్ షాపులలో శుక్రవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీస్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెరిచి ఉన్న దుకాణాలకు జరిమానా విధించారు. సిబ్బంది తదితరులు ఉన్నారు.

సరస్వతీ మాత విగ్రహం విరాళం

కుంటాల, జనవరి 26 : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కదం భోజాబాయి దిగంబర్ శుక్రవారం పెంచికల్‌పాడ్ ప్రభుత్వ పాఠశాలకు రూ. 15 వేల విలువ గల సరస్వతీ మాత విగ్రహాన్ని బహుకరించారు. ఎస్ఎంసీ చైర్మన్ బాబారావు, ఉప సర్పంచ్ జీ. కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ ఏ. చంద్రకాంత్, పీఎస్ సారిక, వీడీసీ సభ్యులు గంగారెడ్డి, యోగేశ్, ఎల్లన్న, శ్యాంరావు, హెచ్ఎం ఎల్లన్న, ఉపాధ్యాయులు ఉమా రాణి, శ్రీనివాస్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ

ఖానాపూర్, జనవరి 26 : ఖానాపూర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో 40 మంది పారిశుధ్య కార్మికులకు చైర్మన్ అంకం రాజేందర్ శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఖలీల్, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అయోధ్య వరకు సైకిల్ యాత్ర

భైంసా : సైకిల్‌యాత్ర చేపట్టిన వారికి స్వాగతం పలుతున్న స్థానికులు

భైంసా, జనవరి 26 : జహీరాబాద్‌కు చెందిన సిద్దు, కుభీర్ మండలం అంతర్ని గ్రామానికి చెందిన రాజు సైకిల్ యాత్రను ప్రారంభించారు. భైంసా మీదుగా వెళ్తుండగా వీరిని పలు పురు పూలమాల శాలువాతో సన్మానించారు. బీజేపీ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, ఏబీవీపీ నాయకులు గంగా ప్రసాద్, పాండురంగ్, లింగం, మారుతి, సురేంధర్, భాస్కర్, రాజు, సంతోష్, సాయి, పెరుగు నవీన్, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), జనవరి 26 : అయోధ్యకు సైకిల్‌పై వెళ్తున్న కుభీర్‌కు చెందిన అంతర్ని రాజు, సంగారెడ్డి జిల్లా అమీరాబాద్‌కు చెందిన సిద్ధేశ్‌ను నర్సాపూర్‌లో యువకులు ఘనంగా సన్మానించి, భోజన ఏర్పాట్లు చేశారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి..

పెంబి, జనవరి 26 : మండలంలోని తాటిగూడ గ్రామానికి చెందిన గుగ్లావత్ గోవింద్(42) అనే వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.ఎస్ఐ రజనీ కాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాటిగూడ గ్రామానికి చెందిన గుగ్లావత్ గోవింద్(42) తనకున్న 8 ఎకరాల్లో 3 ఎకరాలు నీలగిరి, మరో 5 ఎకరాల్లో పత్తి పంటను వేశాడు. వర్షాలు బాగా పడడంతో పత్తి పంట నీటిలో మునగంతో పంట సరిగా పండలేదు. అలాగే నీలగిరి చెట్లు ఎండిపోయాయి. దీంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఈ నెల 24న గోవింద్ తన పత్తి చేనులో పురుగుల మందు తాగాడు. ఇంటికి వచ్చి తన భార్య గుగ్లావత్ సునీతకు చెప్పాడు. భార్య గోవింద్‌ను వెంటనే నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లింది. కాగా పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. గోవింద్ భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

జాతీయ జెండాకు అవమానం

కడెం, జనవరి 26 : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాకు అవమానం జరిగింది. మండలంలోని బెల్లాల్ క్లస్టర్ పరిధిలోని పెద్దబెల్లాల్‌లో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) దాసరి శాలిని ఉదయం 9.30 నిమిషాలకు జెండాను ఆవిష్కరించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటలకే జెండాను కిందికి దించేసి, జెండాతో పాటు, జెండా కర్ర, ఇతర సామగ్రిని తరలించారు. దీనిపై ఏవోను వివరణ కోరగా, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు.

క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

దస్తురాబాద్, జనవరి 26 : క్రీడలపై యువత ఆసక్తిని పెంచుకోవాలని ఎంపీపీ సింగరి కిషన్, సర్పంచ్ నిమ్మతోట రాజమణి శివయ్య పేర్కొన్నారు. ఇటీవల పెంబిలో జరిగిన క్రికెట్ పోటీల్లో దస్తురాబాద్ విజేతగా గెలిపొందింది. కాగా గ్రామ పంచాయతీ కార్యాయలంలో శుక్రవారం బహుమతులను అంద జేశారు. వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, ఉప సర్పంచ్ వర్దెల్లి గోపాల్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ముస్తాఫా, నాయకులు, క్రికెట్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.